అల్లూరి సీతారామరాజు
విశాలాంధ్ర
పార్వతీపురం మన్యం
పేజి నెం. 7
శుక్రవారం 7, జూన్ 2024

నడిరోడ్డుపై తల్లి, బిడ్డను వదిలేశారు

విశాలాంధ్ర-దేవీపట్నం : అసలే రహదారి సదుపాయం లేని దేవీపట్నం మండలంలో మారుమూల గిరిజన కుగ్రామం చింతలగూడెం. రోగమొస్తే కనీసం మందులు అందక పసరు మందులపై ఆధారపడే గిరిజనులకు అంతు చిక్కని రోగమొస్తే అంతే సంగతులు అటువంటి సమయంలో పురిటి నొప్పులు వచ్చి ప్రసవం కోసం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి చింతలగూడెం గ్రామానికి చెందిన గర్భిణీ జోగమ్మ రంపచోడవరం ఏరియా ఆసుపత్రి కి వచ్చి జాయిన్ అయ్యింది. పండంటి బిడ్డను ప్రసవించింది. వైద్య సేవలు అనంతరం స్వగ్రామం వెళ్లే సమయం లో తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనం లో ఆసుపత్రి నుంచి స్వగ్రామానికి బయలుదేరగా తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్మా సిబ్బంది నిర్వాహకం బాలింతను బిడ్డను మార్గమధ్యలోనే ఆకూరు గ్రామం వద్ద నడి రోడ్డు పై వదిలి వెళ్లిపోయారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఐదు వందలు చెల్లించి ఆమె ఆటోపై చింతలగూడెం గ్రామానికి వెళ్లారు.గిరిజన నిండు బాలింతను అలా మధ్యలో వదిలేయటం పై సర్వత్రా విమర్శలు విన్పిస్తున్నాయి.

పరుగు పందెంలో స్వర్ణ పతకం సాధించిన గోపికి సత్కారం

విశాలాంధ్ర-అనంతగిరి : కేలో భారత్ యూత్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియా నిర్వహించిన పోటీల్లో 5000 మీటర్స్ పరుగు పందెంలో స్వర్ణ పతకం సాధించిన రొంపల్లి వెల్ఫేర్ అసిస్టెంట్ కొర్రా గోపిని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సత్కరించిన ఎంపీపీ శెట్టి నీలవేణి, ఎంపీడీవో నగేష్ తదితరులు ఘనంగా సన్మానించారు.ఇటీవల జాతీయస్థాయి 5కే మారథాన్ పోటీలు వారణాసిలో జరుగుగా గోపి స్వర్ణ పథకం సాధించిన విషయం తెలిసిందే అంతర్జాతీయ స్థాయిలోనూ ప్రతిభ కనబరచాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు దుస్సాల్వతో సత్కరించడంతోపాటు కొంతమేర ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ఏవో లక్ష్మీనారాయణ హౌసింగ్ నాగేశ్వరరావు జూనియర్ అసిస్టెంట్ రాజమ్మ రొంపల్లి పంచాయతీ కార్యదర్శి శుభ శేఖర్ కంప్యూటర్ ఆపరేటర్ మూర్తి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల పునఃప్రారంభం నాటికి విద్యార్థులు హాజరు తప్పనిసరి

విశాలాంధ్ర-జిమాడుగుల : పాఠశాల పున ప్రాణానికి మరొక వారం రోజులు గడువున్నప్పటికీ పాఠశాల మొత్తం పరిశుభ్రంగా ఉంచాలని గిరిజన సంక్షేమ శాఖ మండల సహాయ అధికారి ఏ తిరూపాల్ అన్నారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులకు తప్పనిసరి వైద్య పరీక్షలు నిర్వహించాలని, పాఠశాల ప్రారంభం నాటికి అందరూ విద్యార్థులు హాజరయ్యేలా పాఠశాల సిబ్బంది చుడాలని ఆయన సూచించారు. కళాశాల ప్రారంభ అయ్యి వారం రోజులు కావస్తున్న విద్యార్థులు ఇంకా కళాశాలకు చేరుకోలేదని, వెంటనే ద్వితీయ సంవత్సర విద్యార్థులు కళాశాలకు చేరుకోవాలని ఆయన సూచించారు.

పిడుగు పడి ఐదు ఎద్దులు మృతి

విశాలాంధ్ర-జీ.మాడుగుల.. మండలం సోలభం పంచాయతీకి చెందిన మొండికోట గ్రామస్తుడైన సీదరి చిన్నారావు చెందిన ఐదు దుక్కి ఎద్దులు బుధవారం పడిన భారీ వర్షంకు పిడుగుపడి మృతి చెందాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తూ ఉంటామని ఆయన అన్నారు. కానీ వ్యవసాయం సీజన్‌లో ఎద్దులు మృతి చెందడంతో. తీరని నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధి కారులు స్పందించి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు.

కుట్టుమిషన్లను సద్వినియోగం చేసుకోండి

నిరుపేద గిరిజన మహిళలకు ఉపాధి నిమిత్తం కుట్టుమిషన్ల పంపిణీ

స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఫౌండర్ పి. స్వర్ణ

విశాలాంధ్ర-చింతపల్లి : నిరుపేద గిరిజన మహిళలు కుట్టు మిషన్ల ద్వారా చేతి వృత్తిని నేర్చుకుని ఆర్థికంగా ఉపాధి పొందాలని రాజమండ్రికి చెందిన స్వర్ణ సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకురాలు పి.స్వర్ణ అన్నారు. మండలంలోని గడపరాయి గ్రామంలో గురువారం ఆ గ్రామంలో ఉన్న నిరుపేద గిరిజన మహిళలకు ఆమె 30 కుట్టుమిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాటలు చెప్పే పెదవుల కన్నా.. అన్నం పెట్టే చేతులు మిన్న, మాటల్లో కాదు కృషి, పట్టుదల ఉంటే చేతల్లో చూపించాలి అనే నినాదంతో మహిళలను చేతివృత్తుల ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించుకొని ఆర్థికంగా కుటుంబానికి ఆసరాగా ఉండాలనే ఆలోచనతో మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు తమ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఇప్పటివరకు సుమారు 8వేల మందికి కుట్టుమిషన్లు

అందజేయడం జరిగిందన్నారు. అదే క్రమంలో మన్య ప్రాంతంలోనూ ఇటువంటి కార్యక్రమాలు చేయాలనే సంకల్పంతో గడప రాయి గ్రామంలో ఈరోజు (గురువారం) 30 మిషన్లను స్థానిక నిరుపేద మహిళలకు అందజేయడం జరిగింది అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామస్తులు ఆమెను దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు సిహెచ్ రాజా రమేష్, కొర్ర సూరిబాబు, పాస్టర్లు కొర్ర సామ్యూల్, దొరబాబు, పాంగి రాంబాబు, సీందెరి రాంబాబు, కుట్టుమిషన్‌ల లబ్ధిదారులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

పిడుగు ధాటికి ఎలక్ట్రిక్ వస్తువులు ధ్వంసం

విశాలాంధ్ర-వై.రామవరం : వై.రామవరంలో గురువారం పిడుగు ధాటికి ఓ ఇంట్లో టీవీ, ఫ్రిజ్,కూలర్,కరెంటు బోర్డులు, వైర్లు ధ్వంసం అయ్యాయి.గ్రామంలో కూరగాయలు వ్యాపారి రోలుపల్లి లక్ష్మణ్(బుజ్జి) ఇంట్లో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వర్షం, గాలులు, పిడుగు శబ్దాలు సంభవించిన సమయంలో అతని భార్య సీత,ఏడాది వయసు చంటి పాప మాత్రమే ఉన్నారని పిడుగు ధాటికి వారు తీవ్ర భయాందోళనలకు గురైనట్లు తెలిపారు.

సిపిఎం పార్టీ ఎంపీ అభ్యర్థికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

సిపిఎం పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చిన్నయ్య పడాల్

విశాలాంధ్ర-చింతపల్లి : కేంద్ర రాష్ట్రాలలో నూతనంగా ఏర్పడనున్న ప్రభుత్వాలకు మన్య ప్రాంతంలో సమస్యలు స్వాగతం పలుకుతున్నాయని సిపిఎం పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. గురువారం చింతపల్లి, జీకేవీది, కొయ్యూరు మండలాల సిపిఎం పార్టీ కార్యకర్తలతో సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ అరకు పార్లమెంటు సిపిఎం పార్టీ అభ్యర్థికి ఎన్నికల మెటీరియల్ ఖర్చులు తప్ప ప్రజలకు ఖర్చు పెట్టకుండా స్వచ్ఛందంగా 1 లక్ష 23 వేల ఓట్లు వేసిన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, నిరుద్యోగ వర్గాలతో పాటు ముస్లిం మైనారిటీ వర్గాలకు, అరకు పార్లమెంటు పరిధిలోని ఓటర్ లందరికీ సిపిఎం పార్టీ కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తుందన్నారు, ఓటర్లు చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ సమస్యలపై అండగా నిలబడి సిపిఎం పార్టీ ప్రజల పక్షాన మరిన్ని పోరాటాలు చేస్తుందన్నారు, కేంద్ర, రాష్ట్రాలలో ఏర్పడబోయే కొత్త ప్రభుత్వాలకు మన్య ప్రాంతం సమస్యలతో స్వాగతం పలుకుతుందన్నారు, అనేక గ్రామాలలో త్రాగు, సాగునీరు, రహదారులు, విద్యుత్ వంటి కనీస మౌలికమైన సదుపాయాలతో పాటు, రాజ్యాంగం కల్పించిన గిరిజన చట్టాలు, హక్కులు 1/70 చట్టం, జీవో నెంబర్ 3, నకిలీ గిరిజనులు, ఐదవ షెడ్యూల్ ప్రాంతం కాపాడవలసిన బాధ్యత రాబోవు నూతన ప్రభుత్వాలపై ఉందన్నారు. గిరిజన ప్రాంతంలో అరకు, చింతపల్లి, కొయ్యూరు మండలాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణాలు నిలుపుదల, అడవుల సంరక్షణ పేరుతో అంబానీ ఆదానీలకు భారతదేశం అడవులు ప్రైవేటీకరణను గిరిజనులు వ్యతిరేకిస్తున్న విషయం రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు, గిరిజన గ్రామాలలో లేట రైట్ మైనింగ్ ఎర్రమట్టి లాంటి ఖనిజాలను తీసి ఆ ప్రాంతాలను పంట పొలాలు, మంచినీళ్లకు దూరం చేస్తున్నారని, ఇటువంటి వాటి పై కూడా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు, పాడేరు, అరకు, చింతపల్లి కేంద్రంగా చిన్న తరహా పరిశ్రమాలు కాఫీ, మిర్యాలు, మొక్కజొన్న, చింతపండు, అడ్డాకులు, విస్తర్లు తయారీ వంటి పరిశ్రమలు ఏర్పాటు చేసి గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించవలసిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు మండలాల కార్యదర్శిలు పాంగి ధనుంజయ్, అంపురంగి బుజ్జిబాబు. ఎస్ సూరిబాబు, సాగిన చిరంజీవి, గడుతూరి సత్యనారాయణ, వై అప్పలనాయుడు, ఎస్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

వరద సహాయక కార్యక్రమాలకు సిద్ధం కండి : కలెక్టర్ సునీత

విశాలాంధ్ర-రంపచోడవరం : ఈ వర్షాకాలంలో వరదలను ఎదుర్కొనే విధంగా ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేయు సహాయక కార్యక్రమాల ముందస్తుగా సిద్ధంగా ఉండాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ యం.విజయ సునీత సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంకాలం జిల్లా కలెక్టర్ వారు ఈసంవత్సరం వరదలకు ఎదుర్కొనే విధంగా ముందస్తు కార్యక్రమాలు ఏర్పాటు కొరకు వీడియో కాన్ఫరెన్స్ రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వారితో నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరం వివిధ శాఖల నుండి వరదలు ఎదుర్కొనే విధంగా ఏ కార్యక్రమాలు ఏర్పాటు చేయుచున్నది కలెక్టర్ వారు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వారికి ఆరా తీశారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే జిల్లా కలెక్టర్ వారితో మాట్లాడుతూ ప్రతి మండల కేంద్రంలోని వరద బాధితులకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని. మూడు నెలల పాటు ముందస్తుగా రేషన్ జి సి సి గోడౌన్‌లలో ఏర్పాటు చేయుట. పెట్రోల్ ఆయిల్ అందుబాటులో ఏర్పాటు చేయుట. లాంచీలు ట్రాక్టర్లు ఎక్కడికక్కడ అందుబాటులో ఏర్పాటు చేయుట. వరద బాధితులకు పునరావాస కేంద్రాల్లో ఉన్నప్పుడు ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయుట. ఇండ్లు వరదలకు దెబ్బతిన్న వాటిని సర్వే చేయుట. వ్యవసాయం దెబ్బతిన్న రైతుల పొలాలను సర్వే చేయుట. జెసిపిలు ట్రాక్టర్లు ఎక్కడికక్కడ అందుబాటులో ఏర్పాటు చేయుట. వరదలు వచ్చినప్పుడు కరెంటు నిలిపివేయుట అదేవిధంగా వరదలు తగ్గిన వెంటనే తిరిగి కరెంటు పునరుద్దించుట అదేవిధంగా రెవిన్యూ శాఖ నుండి అధికారులను సిబ్బందిని ప్రతి మండలంలోని అందుబాటులో ఏర్పాటుచేయుట తదితర విషయాలు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే జిల్లా కలెక్టర్ వారికి వివరించడం జరిగింది. వివిధ శాఖలకు సంబంధించిన వరద బాధితుల సహాయ సహకారాల కొరకు శాఖల వారీగా నివేదికల సమర్పించాలని జిల్లా కలెక్టర్ తెలియజేయడం జరిగింది.

వరహాలగెడ్డ ఆక్రమణలను తొలగించండి మహాప్రభో!

- గెడ్డ ప్రాంతాన్ని కబ్జా చేస్తున్న బడాబాబులు
- వర్షాకాలంలో ముంపునకు గురౌతున్న లోతట్టు కాలనివాసులు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : కాదేది కబ్జాకు అనర్హత అన్న చందంగా తయారైంది కబ్జా దారుల పరిస్థితి.పట్టణ నడిబొడ్డులోజిల్లా కేంద్రం గుండా వెళ్తున్న వరహాలగెడ్డ పరివాహక ప్రాంతంపై ఆక్రమణదారులకళ్లు పడ్డాయి.గత కొన్నేళ్లుగా గెడ్డ పరివాహక ప్రాంతాన్ని ఆక్రమిస్తూ ఇళ్ల, పెద్దపెద్ద భవనాలను నిర్మిస్తున్నారు. అయినా సంబంధిత అధికారులు కనీసం పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో ఓ వ్యాపారి పార్వతీపురం ప్రధాన రహదారిలోని వరహాల గెడ్డ గట్టుని ఆక్రమించి భవన నిర్మాణానికి ప్రయత్నించాడు. అప్పట్లో ప్రజా సంఘాలు, కొంతమంది ప్రజలు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు.అలాగే ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు రాజకీయ పలుకు బడితో అధికారులు కళ్లు కప్పి గెడ్డను ఆక్రమించి పెద్ద భవన నిర్మాణాలే చేపట్టారని ఈ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు.ఆక్రమణలతో వరహాల గెడ్డ రోజురోజుకూ కుచించుకుపోతుంది.ఫలితంగా భారీ వర్షాల సమయంలో వరహాల గెడ్డ పరివాహక ప్రాంతంలోని సౌందర్య థియేటర్ వీధి, ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని గణేష్ కాలనీ, బైపాస్ కాలనీలు ముంపు బారిన పడుతున్నాయి.

చర్యలు తీసుకుంటాం... వరహాల గెడ్డ పరివాహక ప్రాంతం ఆక్రమణకు గురౌతున్నట్లు కొంతమంది నుంచి ఫిర్యాదు అందాయని పట్టణ ప్రణాళిక విభాగం, రెవెన్యూ శాఖకు చెందిన అధికారులు ఈ ప్రాంతాన్ని పరిశీలించి సమగ్ర నివేదిక ఇచ్చిన అనంతరం ఆక్రమణలు నిజమైతే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని మునిసిపల్ కమీషనర్ కె.శ్రీనివాస్ అన్నారు.

ప్రభుత్వ ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-సీతంపేట : సంచాలకులు ఉపాధి మరియు శిక్షణ శాఖ విజయవాడ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆదేశానుసారం ఆగస్టు నెల 2024- 25 సంవత్సరం ప్రభుత్వ ఐటిఐ సీతంపేట పార్వతీపురం జిల్లా ఈ దిగువన పేర్కొన్న వివిధ ట్రేడుల్లో-1 ఎలక్ట్రీషియన్, 2ఫీట్టర్ 3ఎలక్ట్రిషన్ మెకానిక్ 4వెల్డర్ 5కంప్యూటర్ ఆపరేటర్, ప్రోగ్రామింగ్ అసిస్టెంట్6 డ్రెస్ మేకింగ్ ట్రేడుల్లో ఏర్పాటు చేసిన సీట్లు భర్తీ కొరకు ఆసక్తి గల షెడ్యూల్ తెగల విద్యార్థులు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మూటక గోపాలకృష్ణ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఐటిఐ.ఏపీ.గవ్.ఇన్ వెబ్సైట్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. తేదీ09-05-2024 నుండి 10-06-2024 వరకు దరఖాస్తులు చేసుకోవా లన్నారు. దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు మెరిట్ విద్యార్థులు మాత్రమే ఆన్లైన్లో కనిపిస్తాయని తెలిపారు. వెరిఫికేషన్కు ఈ దిగున తెలిపిన ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకురావాలన్నారు 10 మార్కులు జాబితా, కులధ్రువీకరణపత్రం, టీసి, ఈడబ్ల్యుఎస్, ఆధార్ కార్డు పాస్ ఫోటోలతో సీతంపేట ప్రభుత్వ ఐటిఐ నందు హాజరవ్వాలి అన్నారు. పూర్తి వివరాలు నిమిత్తం ఈ దిగువ తెలిపిన ఫోన్ నెంబర్లకు, సంద్రించాలన్నారు. 7579062449-9390063881-9441930405-9491134464.

ఎమ్మెల్యే జగదీశ్వరిని సన్మానించిన జనసేన

విశాలాంధ్ర-కురుపాం : ఎన్నికల్లో విజయం సాధించిన కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిని నియోజకవర్గ జనసేన ఇన్చార్జి కంద్లకు మల్లేశ్వరరావు, వంశీల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను విజయానికి సైనికుల్లా పనిచేసిన జనసేన నాయకులు, కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో ప్రజలకు సేవలు అందించటంలో కూడా కలిసి పనిచేద్దామని ఎల్లప్పుడు విలువైన సలహాలు, సూచనలు చేస్తుండాలని కోరారు. నాయకులు బెవర శివ, డి.అఖిల్, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

104 వైద్య శిబిరం నిర్వహణ

విశాలాంధ్ర-గరుగుబిల్లి/బెలగాం : గరుగుబిల్లి మండలం చినగుడబ గ్రామంలో 104 వైద్య శిబిరాన్ని గురువారం డాక్టర్ సంతోష్ కుమార్ నిర్వహించారు. గర్భిణీల్లో రక్తహీనత, హైరిస్క్ ఉన్న వారు రావడం జరిగింది. వీరికి అన్ని రక్త పరీక్షలుచేసి గర్భిణీలకు అందజేస్తున్న వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. వారికి అవసరం అయిన మందులు ఇస్తూ వారు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. పిహెచ్సిలో సాధారణ ప్రసవాలు జరిగేలా సిబ్బంది చర్యలు చేపట్టా లన్నారు. రక్తహీనత, హైరిస్క్ సమస్యలకు గర్భిణీలు గురికాకుండా వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. అదేవిధంగా ఈ శిబిరానికి దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్నవారు, 60 సంవత్సరాలు పైబడిన వారు ఈ వైద్య సేవలు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఉదయకుమారి, మౌనిక, ఈశ్వరి, రమేష్, 104 సిబ్బంది దుర్గాప్రసాద్, శంకర్రావు, ఆశ పాల్గొన్నారు.

కూటమి గెలుపు అభివృద్ధికి మలుపు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : బిజెపి, టిడిపి, జనసేన కూటమి ద్వారా మన రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని బిజెపి కన్వినర్ సొండి సంజీవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ప్రజలు భావించి కూటమి అభ్యర్థి విజయ చంద్రని ఎవరూ ఊహించని మెజార్టీతో గెలిపించారని, అందులకు బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, బిజెపి జిల్లాస్థాయి మండల, పట్టణ, స్థాయి అధ్యక్ష, కార్యదర్శులకు, కార్యకర్తలకు, ముఖ్యంగా నియోజకవర్గ పరిధి టిడిపి అగ్ర నాయకులకు జనసేన సైన్య అగ్ర నాయకులకు, కార్యకర్తలందరికీ బిజెపి తరపున బిజెపి కన్వీనర్ గా కృతజ్ఞతలు తెలిపారు. చాలామంది లెక్కలు ఊహలు తలక్రిందులయ్యాయని, విజయ్‌చంద్ర పేద, మధ్యతరగతి, వ్యాపార, ఉద్యోగస్తులు స్థితిగతులు తెలిసిన వ్యక్తి అనిటున్నత చదువరి అని కావున నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపి అందరిమన్నలను పొందగల సమర్థత కలిగిన వ్యక్తి అని కొనియాడారు.

చంద్రబాబునాయుడును కలిసిన సాలూరు ఎమ్మెల్యే సంధ్యారాణి

విశాలాంధ్ర-సాలూరు టౌన్ : మర్యాదపూర్వకంగా కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబును కలిసిన సాలూరు ఎమ్మెల్యే సంధ్యారాణి. గురువారం టిడిపి అధ్యక్షులు కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును సాలూరు ఎమ్మెల్యే గుమ్మిడి సంధ్యారాణి మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలియజేశారు. ఆమె వారితో చెబుతూ నన్ను నమ్మి నాకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినందుకు నేను ధన్యున్నే ఉంటానని అన్నారు.పార్టీ నామీద పెట్టుకుని నమ్మకానికి ఒమ్ము చేయకుండా కష్టపడి నాప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుంటాను. నా ప్రాంత ప్రజలకు నేను కృతజ్ఞ భావంతో మెలుగుతాను అని తెలియజేశారు. అలాగే నిరంతరం నియోజవర్గానికి అందుబాటులో ఉంటూ ప్రతి సంక్షేమాన్ని పథకాన్ని ప్రజలకు చేరువయ్యేలా చూసుకునే బాధ్యత నేను తీసుకుంటాను అని చంద్రబాబు నాయుడుకు వివరించారు.

ఎమ్మెల్యే జయకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రిన్సిపాల్

విశాలాంధ్ర-సీతంపేట : వీరఘట్టం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డిజిఎస్వి త్రినాధ పాలకొండ నియోజకవర్గం జనసేన పార్టీ నూతన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జూనియర్ కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని, జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేసినట్లయితే విద్యార్థుల చదువుకు తోడ్పాటు అందించిన వారు అవుతారని అన్నారు. ప్రిన్సిపాల్ తో పాటు కళాశాల సిబ్బంది నూతన ఎమ్మెల్యే జయకృష్ణను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

చంద్రబాబును, లోకేషను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసిన ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

పార్వతీపురం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును పార్వతీపురం నుండి టిడిపి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యేగా గెలిచిన బోనెల విజయ్ చంద్ర గురువారంనాడు మంగళగిరిలో పార్టీ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్వతీపురం నియోజకవర్గం నుంచి తనకు ఎంఎల్ఏ అభ్యర్థిగా అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్వతీపురంలో ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, ఓటర్లు తనకు అందించిన సహకారాన్ని వివరించారు.

విశాలాంధ్ర-పార్వతీపురం : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను పార్వతీపురం నుండి టిడిపి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యేగా గెలిచిన బోనెల విజయ్ చంద్ర గురువారంనాడు మంగళగిరిలో పార్టీ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్వతీపురం నియోజకవర్గం నుంచి తనకు ఎంఎల్ఏ అభ్యర్థిగా అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్వతీపురంలో ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తనకు అందించిన సహకారాన్ని వివరించారు.

మక్కువలో టిడిపి శ్రేణులు సంబరాలు

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలాలు కోడ్ ముగియడంతో మక్కువ మేజర్ పంచాయతీలో టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు సీనియర్ నాయకులు మావుడి ప్రసాదరావు నాయుడును వీధి వీధికి పిలుచుకొని టిడిపి కార్యకర్తలు సన్మాన కార్యక్రమాలు చేపడుతున్నారు. గురువారం కూరాకుల వీధి ఎస్సీ వీధి రెల్లి వీధి లలో కేకులను కట్ చేసి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ న్నారు ఇకనైనా మక్కువ మేజర్ పంచాయితీ ఎమ్మెల్యే గుమ్మడి సంధ్యారాణి సహాయ సహకారాలతో ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో అభివృద్ధికి పాటుపడాలని టిడిపి శ్రేణులంతా కోరుచున్నారు.

భార్య మృతికి కారకుడైన భర్తను రిమాండ్‌కు తరలింపు

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండల కేంద్రం ఎస్సీ కాలనీకి చెందిన తుట్ట మాధురి మృతికి భర్త కృష్ణ పెట్టిన ఇబ్బందులే కారణమని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై పి నరసింహమూర్తి తెలిపారు. గతనెల మే 22వ తేదీన మాధురి ఇంటిలోనే టర్పెంటైల్ వంటిపై పోసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. అనంతరం కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ ఈనెల 1వ తేదీన మృతిచెందింది మాధురి మృతికి భర్త పెట్టిన ఇబ్బందులు కారణమని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై నరసింహమూర్తి తెలిపారు.

టిడిపి విజయంపై తమ్ముళ్లు సంబరాలు

విశాలాంధ్ర-దేవీపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి విజయాన్ని పురస్కరించుకుని దేవీపట్నం మండలం ఏసుగులగూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో గురువారం దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజామణి ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవితో పాటు రాష్ట్రంలోను, దేశంలోను నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నటువంటి ఎన్డిఏ కూటమికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు లంక హరిబాబు, మండల, జిల్లా,రాష్ట్ర నాయకులు మట్ట మెహెర్ బాబా గౌడ్, గోళ్ళ చంటిబాబు, కారం పోశమ్మ, నగేష్, బాబురావు,ముచ్చు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

25 ఏళ్ల సంధ్యారాణి కల ఫలించింది

18 ఏళ్ల తర్వాత సాలూరులో పసుపు రెపరెపలు
తండ్రికి తగ్గ తనయగా సంధ్యారాణి మార్క్

విశాలాంధ్ర-పాచిపెంట... ఓరిస్తే కోడిగుడ్డు గంపడు అన్న సామెత పెద్దలు ఊరికే పెట్టలేదు అన్నదానికి ఉదాహరణ సాలూరు నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే గుమ్మడి సంధ్యారాణి ఉదాహరణగా చెప్పవచ్చు. 25 ఏళ్లుగా ప్రతిపక్ష పార్టీలో ఉంటూ ఎన్నో ఒడిదుడుకులు అవమానాలు అపజయాలు ఆర్థిక ఇబ్బందులు ఇతరాత్ర సమస్యలను ఎదుర్కొని చివరకు సాలూరు నియోజకవర్గ పీఠం దక్కించుకున్న సాలూరు నియోజకవర్గానికి తొలి మహిళ ఎమ్మెల్యేగా రికార్డ్ సృష్టించారు. కాగా చంద్రబాబు అధికారంలో ఉండగా తొలి మహిళ ఎమ్మెల్సీగా సాలూరు కు నియమితి లైన తొలి ఎమ్మెల్సీ కూడా ఆమె. సాలూరు నియోజకవర్గం లో గుమ్మడి సంధ్యారాణికి తనదైన ముద్ర వేసుకున్నారు. నియోజక వర్గ కేంద్రమైన సాలూరులో తిరుగులేని మెజారిటీని సాధించి ఎమ్మెల్యేగా గెలుపొందడం సర్వత్ర చర్చనీయాంసంగా మారింది. సాలూరు పట్టణంలో కౌన్సిలర్లు మండలాలలో ఎంపీటీసీలు సర్పంచులు జడ్పిటిసిలు పూర్తిగా వైకాపా ప్రజాపతినిధులే. అయినప్పటికీ నియోజకవర్గంలో ఉన్న మండలాల సైతం మెజారిటీ తెచ్చి పెట్టడం నిజంగా ఆమె రాజకీయ చతురతతో కూడిన వ్యవహార శైలే అని చెప్పక తప్పదు. ఎన్ని అపజయాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికై తన చిరకాల కలను నెరవేర్చుకున్నారు. ఈనెల 9న జరగబోయే ప్రమాణ స్వీకార. కార్యక్రమంలో మొట్టమొదటిసారిగా గుమ్మడి సంధ్యారాణి అనే నేను... ప్రమాణ స్వీకారం సాలూరు నియోజకవర్గం లో మొట్టమొదటి మహిళా ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కాగా విద్యావంతురాలు వినయ విధేయతలు తోపాటు మంచి వాక్చాతుర్యం కలిగిన సంధ్యారాణికి చంద్రబాబు సమకూర్చే మంత్రివర్గంలో చోటు లభిస్తుందని పలుపురు విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు . అంతేకాకుండా సాలూరు డిప్యూటీ సీఎం, గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు రాజన్న దొరపై గెలిచి సాలూరు నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి తొలి మహిళ శాసనసభ్యురాలు కావడం కూడా కలిసొచ్చా అంశంగా విశ్లేషకులు భావిస్తున్నారు. రాజన్నదొరపై అఖండ విజయం సాధించడంతోపాటు గిరిజన మహిళ విద్యావంతురాలుకు చంద్రబాబు లోకేష్ దగ్గర మంచి మార్కులు ఉండడంతో కలిసి వచ్చే అంశంగా క్యాబినెట్లో చోటు దక్కుతుందని కూటమి లో భాగమైన తెలుగుదేశం జనసేన కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సాలూరు నియోజకవర్గం లో నాలుగు సార్లు ఏకధాటిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన రాజన్న దొరను ఢీకొట్టడం అంటే ఆశామాషి కాదు అలాంటిది ఒక్క మహిళ తన రాజకీయ చతురతతో రెండు దశాబ్దాలుగా అధికారంలో ఉన్న రాజన్న దొరపై ఘనవిజయం సాధించడతో వైకాపా నియోజకవర్గ నాయకులకు ఒక్కసారిగా మైండ్ బ్లాక్ అయింది. నాలుగు మండలాలతో పాటు సాలూరు పట్టణంలో వైకాపాకు చెందిన ప్రజాప్రతినిధులే ఉన్నారు. పార్టీల గెలుపు పై చేసిన అన్ని విశ్లేషకులు కూడా సాలూరులో తక్కువ మెజారిటీతో అయినా రాజన్న దొర గెలుపు ఖాయమని ఇంటిలిజెన్సీ నివేదికలు కూడా స్పష్టం చేయడం రాజన్న దొర గెలుపు నల్లేరు మీద నడకేనని అంత మంది భావించారు. ఉమ్మడి కూటమి అభ్యర్థి సంధ్యారాణి తన ప్రచారంలో ఏం మంత్రం వేసారో గాని ఒక్కసారిగా గెలుపును తమవైపు వచ్చేలా ప్రయత్నం చేశారు. మూడుసార్లు ఓటమి పాలైన సంధ్యారానికి సానుభూతి కూడా కలిసి వచ్చే అంశమేనని చెప్పక తప్పదు.అధిష్టానం ఈమె పట్ల తొలి నుంచి కనపరిచిన సానుభూతి సానుకూల పరిస్థితులు మంత్రివర్గ క్యాబినెట్ కి తీసుకుంటారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కాగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేల తొలి జాబితాలో సాలూరు నియోజకవర్గం లో గుమ్మడి సంధ్యారాణి పేరు తొలి జాబితాలో ఉండడం కూడా ఆమెపై అధిష్టానానికి వున్న ప్రత్యేకత గా చెప్పవచ్చు. మహిళల కోట తో పాటు ఎస్టీ కోట కలిసి వచ్చే అంశాలతో పాటు విద్యావంతురాలుగా ఆమెకు కలిసి వచ్చే అంశంగా విశ్లేషకులు నుండి అభిప్రాయం వ్యక్తం అవుతుంది. కాగా సాలూరు నియోజకవర్గం లో కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత పరంగా గిరిజన సంక్షేమ శాఖ కట్ట పెట్టడంతో ఎస్టీ కోటా కింద సంధ్యారాణికి మంత్రి పదవి దక్కే చాన్సులు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయని పలుపురు భావిస్తున్నారు. గిరిజన మహిళ అయినప్పటికీ 25 ఏళ్లు పాటు ఏ పదవి లేకుండా తనదైన శైలిలో ప్రతిపక్షం పై పోరాటం చేస్తూ నియోజకవర్గంలో ఉన్న అంతమంది నాయకులను ఏకతాటిపై నడిపించే సత్తా ఆమెకు కలిసి వచ్చే అంశాలు. వీటన్నిటిని పరిగణలోకి తీసుకొని సంధ్యారాణికి మంత్రి పదవి దక్కుతుందనే ఆశలు నియోజకవర్గంలో షికార్లు చేస్తున్నాయి. ఎన్నికల సమయం లో అభివృద్ధి ఏమిటో నేను చూపిస్తాను అని ప్రజలకు మాటిచ్చిన సంధ్యారాణికి మంత్రి పదవి దక్కితే ఈ ప్రాంతంలో చిరకాల ముద్ర వేసుకుంటారనే అభిప్రాయం కూడా సర్వత్ర వ్యక్తం అవుతుంది. మంత్రి మరియు డిప్యూటీ సీఎం అయిన రాజన్న ధరను గెలిచి సాలూరు పీఠం దక్కించుకోవడం ఆమెకు ఆమె సాటి. ఇలాంటి పరిస్థితులు కూటమి అధిష్టానం అవగాహన చేసుకుని సంధ్యారానికి మంత్రి పదవి ఉంటే ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పదములోకి తీసుకు వస్తుందని అభిప్రాయం కూడా నియోజకవర్గ ప్రజల నుండి వ్యక్తం అవుతుంది. ఏది ఏమైనా సరిగ్గా 18 ఏళ్ల తర్వాత సాలూరు నియోజకవర్గం లో పసుపు జెండా రెపరెపలాడటంతో కూటమి అభ్యర్థుల ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి. తండ్రికి తగ్గ తనయగా సంధ్యారాణి పేరు దక్కించుకున్నారు.

వరదలు ఎదుర్కోడానికి సమాయత్తమవ్వాలి

- కంట్రోల్ రూములు ఏర్పాటు చేయండి
- నిత్యావసరాలు ముందుగానే సరఫరా చేయండి
- జిల్లా కలెక్టర్ విజయ సునీత

విశాలాంధ్ర-పాడేరు : ఈ వర్షాకాలంలో ముంపు మండలాలైన చింతూరు, వి.ఆర్ పురం, కూనవరం, ఏటపాక మండలాలకు వరదలు సంభవించే అవకాశం ఉన్నందున ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం వరదలను ఎదుర్కొనేవిధంగా ముందస్తు కార్యక్రమాలు ఏర్పాటు కొరకు గురువారం సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో కంటే అధిక వర్షపాతం నమోదు కావడం, వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో వరదలు సంభవించే అవకాశం ఉన్నందున ఎటువంటి విపత్కర పరిస్తితులనైనా ఎదుర్కోడానికి సంసిద్ధంగా ఉండాలన్నారు. గత రెండేళ్లుగా వరదలలో విధులు నిర్వహించిన రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరేను గతంలో చేపట్టిన కార్యక్రమాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే మాట్లాడుతూ ప్రతి ముంపు మండల కేంద్రంలోని వరద బాధితులకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగి0దని. ముందస్తుగా మూడు నెలలకు సరిపడా పాటు రేషన్‌సు పంపిణీ చేయడం, జిసిసి గోడౌన్‌లలో భఫర్ స్టాక్ ఏర్పాటు చేయుట, పెట్రోల్ ఆయిల్ అందుబాటులో ఏర్పాటు చేయుట. లాంచీలు ట్రాక్టర్లు అందుబాటులో ఏర్పాటు చేయుట, వరద బాధితులకు పునరావాస కేంద్రాల్లో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు, వరదలకు దెబ్బతిన్న ఇళ్ళ సర్వే, వ్యవసాయం దెబ్బతిన్న రైతుల పొలాల సర్వే, జెసిబిలు, ప్రోక్లైన్లు, రంపపు బ్లేడులు అందుబాటులో ఏర్పాటు చేయుట, వరదలు వచ్చినప్పుడు కరెంటు నిలిపివేసి వరదలు తగ్గిన వెంటనే తిరిగి పునరుద్దించుట, మొదలగు చర్యలు చేపట్టడం జరిగిందని, అదేవిధంగా రెవిస్యూ అధికారులను,

సిబ్బందిని ప్రతి మండలంలోని అందుబాటులో ఉంచడం జరిగిందని, ముఖ్యంగా సమాచార వ్యవస్థ దెబ్బ తింటుందని కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరదలను ఎదుర్కోవటానికి ఆయా శాఖలు వరదలకు ముందు, వరదల సమయంలో, వరదల తరువాత చేయవలసిన కార్యక్రమాల ప్రణాలికలను సిద్దం చేసి నివేదికల సమర్పించాలని ఆదేశించారు. అతి తీవ్రత ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని, ప్రాణ నష్టం, పశు నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సరిపడనంత రేషన్ ను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, అవసరమైన పెట్రోల్, డీజిల్ అందుబాటులో ఉంచాలని జేసి భావన వశిష్ట్ కు సూచించారు. ఇప్పటికే భఫర్ స్టాక్ సిద్ధం చేసామని, వాటిని మారేడుమిల్లి, అరకు లో ఉన్న స్టాక్ కేంద్రాలకు తరలించామని జేసి వివరించారు. నాలుగు మండలాలకు చెందిన సుమారు ఐదారువేల మంది గ్రామస్తులు రోడ్ల పక్కన నివాశాలు ఏర్పాటు చేసుకుంటారని వారికి అవసరమైన టెంట్లు, తార్పాలిన్లు అందజేయాలని ఆయా మండలాల తహసిల్దార్లను, చింతూరు పిఒ చైతన్యను ఆదేశించారు. నాలుగు మండలాలలో 62 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసామని, 16 బోట్లను సిద్ధం చేసామని సంబంధిత తహసిల్దార్లకు ఆదేశాలు జారీ చేసామని పిఒ వివరించారు. అదేవిధంగా అవసరమైన బోర్ మెటీరియల్ సిద్ధం చేయాలని, ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయాలని ఆర్ డబ్ల్యుఎస్ అధికారులను, ఎప్పటికప్పుడు వరద స్థాయిలను తెలియజేస్తూ అప్రమత్తం చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. బ్లీచింగ్, ఫినాయిల్, పారిశుధ్య కార్మికులను సిద్ధం చేయాలని, డిపిఓ ను , గజ ఈతగాల్లను సిద్ధం చేయాలని, మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. కటింగ్ బ్లేడ్లను, జేసిబి, ప్రోక్లైన్లను సిద్ధం చేసుకుని పడిపోయిన చెట్లను, కొమ్మలను వెంటనే తొలగించాలని ఆర్ అండ్ బి అధికారులను, రోడ్లపై నిలచిన మట్టి బురదను తొలగించాలని అగ్నిమాపక అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వరదల అనంతరం పంట నష్టాలను అంచనా వేయాలని, గృహ నష్టాలను అంచనా వేయాలని, విద్యుత్, రహదారుల నష్టాలను అంచనా వేయాలని ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ, సమాచార వ్యవస్థ దెబ్బతినే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలీసు, ఐటిడిఎ వద్ద ఉన్న సేటిలైట్ ఫోన్లను వినియోగించి సమాచారం చేరవేయడం జరుగుతు0దన్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్., ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను అప్రమత్తం చేయాలని, వరద భాదితులను ముందుగానే బలవంతంగా అయినా పునరావాస కేంద్రాలకు తరలించడం ద్వారా ప్రమాద తీవ్రత తగ్గుతుందని తెలిపారు. జిల్లా కేంద్రం తో పాటు, రంపచోడవరం, చింతూరు లలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని, నాలుగు ముంపు మండలాలలో కూడా కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని, 24 గంటలు పని చేసే విధంగా సిబ్బందిని నియమించాలని కలెక్టర్ ఆదేశించారు.

మొక్కలు నాటుదాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయభారతి

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రాణికోటికి ప్రాణవాయువును అందించే మొక్కలను నాటడం, పెంచడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయభారతి అన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మొక్కలు నాటి, వాటిని పెంచి మానవ మనుగడకే గాక, ప్రాణికోటి మనుగడకు ముప్పు వాటిల్లకుండా చూడాలని పిలుపునిచ్చారు. ప్రాణవాయువును అందించే మొక్కలను నాటడం, పెంచడం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాస పాత్రుడు, మాట్లాడుతూ2024 సంవత్సరానికి భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, మరియు స్థితిస్థాపకత అనే ఉద్దేశంతో పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నమని, పర్యావరణ పరిరక్షించడం గురించి అవగాహన పెంచడానికి, ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలని సూచిస్తూ ప్రతి ఏటా జూన్ 5 న ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కంప్యూటర్ సైన్స్ అధ్యాపకురాలు శ్రీమతి లీలా పావని, కెమిస్ట్రీ అధ్యాపకులు శ్రీ

రవీంద్ర నాయక్, %చీూా ౯ా.ూ% లు సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

గిడ్డి ఈశ్వరికి పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువ

గిడ్డి ఈశ్వరికి పుష్పగుచ్చాలు అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఆ పార్టీ చింతపల్లి మండలం నాయకులు

విశాలాంధ్ర-చింతపల్లి : తెదేపా పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరికి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లు వెత్తాయి. సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి తెదేపా అభ్యర్థిగా పాడేరు నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆమె ఓటమి పాలైన విషయం విధితమే. ఈ నేపథ్యంలో గురువారం తన పుట్టినరోజు వేడుకలకు చింతపల్లి మండలం నుంచి ఆ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాడేరు వెళ్లి ఆమెకు పుష్పగుచ్చాలు అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిడ్డి ఈశ్వరి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని అన్నారు. రాజకీయాలలో గెలుపు ఓటములు సహజమని, ప్రజా తీర్పే శిరోధార్యం అన్నారు. వైకాపా అరాచక పాలనను ప్రజలు చరమగీతం పాడారన్నారు. మన్యంలో వైకాపా విజయం సాధించినప్పటికీ రాష్ట్రంలో కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయిందని, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి ప్రజలు తిరుగులేని అదిత్యాన్ని ఇచ్చారన్నారు. రాష్ట్రంలో తెదేపా అధికారం లోకి వచ్చిన సందర్భంగా గిరిజన ప్రాంత హక్కుల పరిరక్షణకు గిడ్డి ఈశ్వరి కృషి చేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. గిడ్డి ఈశ్వరికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండలానికి చెందిన ఆ పార్టీ తమ్ముంగుల ఎంపీటీసీ సభ్యుడు కె అప్పారావు, నాయకులు లక్కోజు నాగభూషణం, వంతల భీమన్న, గోసరెడ్డి సోమేశ్వరరావు, గెమ్మెల రమణ, పాంగి రాము, సరమండ శ్రీధర్, పడాల సత్తిబాబు, అర్జున్, బేతా నాగు, జయ కుమార్ లతో పాటు మరి కొంతమంది నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

జిమాడుగుల : మండల కేంద్రంలో గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కిముడు కళ్యాణం ఆధ్వర్యంలో పాడేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి జన్మదినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈశ్వరి మేడం గారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఓటమి వచ్చినప్పటికీ కుంగిపోకుండా ప్రజలకు సేవ చేసే ధైర్యం పట్టుదల ఓర్పు ఆమె సొంతమని రాజకీయాలలో గెలుపు ఓటములు సహజమేనని అయినా కూడా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం ద్వారా అలాగే కేంద్రంలో ఎన్ డి ఏ భాగస్వామ్యంలో గౌరవ నారా చంద్రబాబు నాయుడు ద్వారా పాడేరు పార్టీ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి ద్వారా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు విద్య, వైద్యం, రోడ్లు, ఉపాధి మొదలైన అన్ని కార్యక్రమాలు ప్రజలకు చేయవచ్చునని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వి.చిరంజీవినాయుడు, ఎల్.బాలయ్య దొర, ఎం.మత్స్యరాజు, వి. కృష్ణమూర్తి నాయుడు, జి. కొండబాబు, ఎం.నారాయణరాజు, ఎల్.రామకృష్ణ, ఎల్.మహేష్ సిసింద్రీ, శ్రీను నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని డీఎంఓ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-బెలగాం : ఆరోగ్య కార్యక్రమాల సమగ్ర నివేదికలను ఎప్పటికప్పుడు పునఃపరిశీలన చేసుకొని ప్రజలకు ఆరోగ్యపరంగా సమస్యలు తలెత్తకుండా తగు కార్యాచరణ చేయాలని జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు స్పష్టం చేశారు. సీతానగరం పిహెచ్సిని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఆసుపత్రికి వచ్చే రోగుల ఆరోగ్య సమస్యలు, అందజేస్తున్న చికిత్స రికార్డులు పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు పూర్తిగా తెలుసుకొని స్పష్టమైన రోగ నిర్ధారణ చేయాలని సూచించారు. దీర్ఘ కాలిక రోగులకు క్షేత్ర స్థాయి పర్యవేక్షణ జరిగేలా చూడాలన్నారు. జ్వర నిర్ధారణ పరీక్షలు సకాలంలో జరపాలన్నారు. ల్యాబ్ రికార్డులు తనిఖీ చేసి రోజు వారీ చేపడుతున్న జ్వర పరీక్షల వివరాలు పరిశీలించారు. అనంతరం అత్యవసర చికిత్స అవసరమైన మందులు,వైద్య పరికరాలు పరిశీలించారు. ప్రధాని రహదారికి సమీపాన ఉన్న ఆసుపత్రి కావున ప్రాథమిక చికిత్స సిద్ధంగా ఉంచాలన్నారు. కుక్క కాటు, పాము కాటు చికిత్స కు అవసరమైన ఎఆర్వి, ఎఎస్వి మందుల లభ్యతను పరిశీలించారు. జాప్యం చేయక చికిత్సను వెంటనే అందజేయాలన్నారు. గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య పర్యవేక్షణకు సంబంచి ప్రిజమ్10 ప్రోగ్రాం పక్కగా నిర్వహించాలన్నారు. షిఫ్ట్ డ్యూటీ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పావని, సిహెచ్ఓ ఎస్వీ రమణ, సూపర్వైజర్లు సత్యవతి, భవాని, శర్మ, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.